# దేవీ నమోస్తుతే..



కీసరగుట్టలో అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనం



బోడుప్పల్,అక్టోబర్19: దేవీశరన్నవరాత్రుల్లో భాగంగా గురువారం బోడుప్పల్‌లోని 9వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారికి స్థానిక కార్పొరేటర్ మోదుగు శేఖర్‌రెడ్డి లావణ్యతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీప్రధాన కార్యదర్శి కృష్ణ, నాయకులు శేఖర్‌రెడ్డి, చక్రపాణిగౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.



మేడ్చల్ పరిధిలోని గడిమైసమ్మ తల్లిని మహాలక్ష్మి దేవీగా అలంకరించారు



రాంపల్లి మహంకాళి ఆలయంలో శ్రీ లలితా దేవి అలంకరణలో అమ్మవారు



దేవీశరన్నవరాత్రులను పురస్కరించుకుని బోడుప్పల్ 4వ డివిజన్‌లో పంచమ తిథి సందర్భంగా వేదపండితులు మహాదేవబట్ల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో చండీహోమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో మహాలక్ష్మి అవతారంలో దర్శనం ఇచ్చిన గాయత్రిమాత.



తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని గాయత్రి మహాక్షేత్రంలో మహాలక్ష్మి దేవిగా అమ్మవారి అలంకరణ

## అమ్మవార్లు..తొమ్మిదిరూపాల్లో






గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం విద్యార్థినులు తీరొక్కపూలతో బతుకమ్మలను తయారు చేసి, కళాశాల మైదానంలో ఉంచి, బతుకమ్మ ఆడారు. అలాగే విద్యార్థులు అమ్మవారి 9 రూపాల్లో విద్యార్థులు వేషధారణతో ఆకట్టుకున్నారు. –మేడ్చల్, అక్టోబర్ 19



పీర్జాదిగూడ కార్పొరేషన్ 25వ డివిజన్ శ్రీ సాయి నగర్‌కాలనీలో శ్రీ లలితా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు

## క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి

శామీర్‌పేట, అక్టోబర్ 19: క్రీడాకారులు ఉత్తమ శిక్షణను అభ్యసించాలని మేడ్చల్ జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.రాజశేఖర్ అన్నారు. తూంకుంట మున్సిపాలిటీలోని రాష్ట్ర క్రీడా పాఠశాలలో మేడ్చల్ జిల్లా స్థాయి అథ్లెటిక్ అండర్–14, 16, 18, 20 బాల బాలికలకు గురువారం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో విద్యార్థులైన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనబరచాలన్నారు. పరుగు, జంప్, అండ్ త్రోవింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన 30 మందిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు. 25, 26వ తేదీన సూర్యాపేటలో జరిగే 10వ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో మేడ్చల్ జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌రావు, అశోక్, సభ్యులు ప్రశాంత్, సునీల్, రవి, సురేందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.



రాష్ట్ర క్రీడా పాఠశాలలో మేడ్చల్ జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు.